
# ఊరు ఊరేసుకుంది

ఎస్. మోహనహరి




ఆ ఊరు చాలా నిశ్శబ్దంగా వుంటుంది.
వల్లకాటిలా దూరంనుంచి చూస్తే.

కాని ఆ ఊర్లో ఎన్నో ప్రత్యేకతలున్నాయి.

అక్కడ మూడు కల్లు దుకాణాలున్నాయి. అక్కడ అమ్మేది చెట్టుమీద కల్లుకాదు. చేతికల్లు! కల్తీ కల్లు!

ఆంధ్రభూమి వారపత్రిక పెద్ద కథల పోటీలో
మూడవ బహుమతి పొందిన కథ



మగవాళ్లు... చిన్నా పెద్దా తేడా లేకుండా.. . రాత్రనక పగలనక తాగుతూనే వుంటారు.

కల్లెందుకు తాగుతారు? నిషాకోసం. నిషా నశాళానికి ఎక్కాలంటే అందులో మందెక్కువ పడాలి.

తాగేవాళ్లు "ఆ మందుని మరీమరీ అడిగి వేసుకుంటారు. అమ్మేవాడు అందులో ఏం కలుపుతాడో వాళ్లకనవసరం. వాళ్లకి కావాలి మత్తు! మత్తులో చిత్తుగా నిదురపోవాలి. అంతే.

కల్లు అమ్మేవాడు ఆబ్కారీ వాళ్లకి తెలిసో తెలియకోగానీ ఉప్పులాంటిది... ఘనపదార్థంలో ఉన్న క్లోరోఫాం... లేక మరొకటి... చిన్న డబ్బాలో తాటాకు చూరుల్లో దాచిపెడతాడు.

తాగేవాళ్లు అడిగినప్పుడు చెంచాడు తీసి కల్లు సీసాలో కలుపుతాడు.

అలా మందు కలిపిన కల్లు తాగినవాళ్లు నడుస్తూ నడుస్తూ బోర్లా పడిపోయి మళ్లీ లేవకుండా ఏకంగా కాటికే వెళ్లినవాళ్లెందరో!

ఆ ఊర్లో కనీసం నెలకి ఒక్కడైనా ఆ కల్తీ కల్లు తాగి చస్తుంటాడు!

ఇహ — మగాడు చిత్తుగా తాగి పడుకుంటే ప్రక్కన పడుకున్న ఆడమనిషి అతడ్ని తట్టి తట్టి లేపుతుంది అతను విసురుగా చెయ్యి విదిలించి పక్కకు తిరిగి పడుకుంటాడు. ఆడమనిషి ఆపసోపాలు పడుతూ రాత్రంతా జాగారం చేస్తుంటుంది

అందుకోసమో? మరెందుకోసమో??

ఆడవాళ్లు సిగమూగుతారు.

విచిత్రంగా రాగాలు తీస్తూ... ఒళ్లంతా ఒంకర్లు తిప్పుతూ నేలమీద బొర్లుతూ...

ఆ ఊరి విశేషం ఇంతేనా? అంటే కానే కాదు. చాలా చాలా వున్నాయ్!!

అక్కడివాళ్లకి బాణామతి, చేతబడులమీద నమ్మకం ఎక్కువ!

విరోచనాలైనా... జ్వరమొచ్చినా... చివరికి పచ్చకామెర్లు వచ్చినా అవి రోగాలు కావు చేతబడి చేశారనుకుంటారు.

బుచ్చమ్మ!!

ఆమె పేరెత్తితే వాళ్లెంత బెదిరిపోతారో అంతే కోపంతో చెరేగి పోతారు!

ఒక్క వారం రోజుల్లో వరుసగా నాలుగు శవాలు లేచేసరికి అది బుచ్చమ్మ పనే అని ఊరివాళ్ల నమ్మకం!

అది వాళ్ల తప్పుకాదు.

బుచ్చమ్మ వేషధారణ!!

నలుపురంగు. గుండ్రటి ముఖం. గుబురు కనుబొమలు. నుదుట రూపాయంత కుంకుమ బొట్టు. మెడలో పూసలు... రుద్రాక్షమాలలు!! ఎవరైనా ఎదురుపడితే చాలు నిలదీసి మాట్లాడుతుంది. అదో తత్వం!!

అంతే. ఆమెతో మాట్లాడిన మనిషికి మరుసటిరోజు నూకలు చెల్లిపోతున్నాయ్.

అదే... అదే... ఆమె చేస్తున్న తప్పు!!

మరో శవం... శవం వెనకాల శవం... శ్మశానానికి వెళ్తుంటే ఊర్లో వాళ్లందరిలో తెగింపు వచ్చేసింది.

తోడుగా అగ్నిలో ఆజ్యం పోసే సర్పంచ్!

మగాళ్లందరూ ఆమెని చుట్టుముట్టేశా

రు.

జడలు విరబోసుకున్న దయ్యంలా ఊరి మొదట్లో తాతలనాటి చింతచెట్టుకి కట్టేశారామెని.

వంద గజాల దూరంలో కుర్చేసుకుని కూర్చున్నాడు సర్పంచ్.

"చెప్పు బుచ్చమ్మా! ఈ ఊరి ఆడమనిషివి. మా మీద పగెందుకు నీకు?" అన్నాడు.

జడలు కట్టిన జుట్టుని విదిలించింది బుచ్చమ్మ. కల్లు తాగిన నిషాలో అగ్నిబింబాల్లాంటి ఆమె కళ్లు సూటిగా సర్పంచ్‌వైపు చూశాయి.

సర్పంచ్ బెదిరిపోయాడు. బుచ్చమ్మ బ్రతికితే తను మళ్లీబట్టకట్టలేడనుకున్నాడు.

పళ్లు పటపట నూరుతూ "ఒరేయ్! కానియ్యండ్రా" అన్నాడు.

మరుక్షణంలో బుచ్చమ్మమీద పెట్రోలు జడివానలు కురిపించారందరూ.

సర్పంచ్ సైగచేశాడు.

ఇరవై ఏళ్ల కుర్రాడు అగ్గిపుల్లని వెలిగించి ఆమెమీదకి విసిరాడు. ఆ తర్వాత్తరవాత అదేకుర్రాడు విచిత్రంగా చస్తాడని వాళ్లకి తెలీదు.

భగ్గున మంటలు చెలరేగాయి.

బుచ్చమ్మ అరుస్తున్న అరుపులకి ఇళ్ల లోన నక్కున్న ఆడమనుషుల గుండెలు అదిరిపోతున్నాయ్.

మంటలు!! భగభగ మండే మంటలు!!!

బుచ్చమ్మ వాళ్ల దగ్గరనుంచి చెట్టు పైదాకా పైకి పైపైకి ఎగిసిపడే మంటలు!!

బుచ్చమ్మ కాలి మసైపోయింది!!

అప్పటినుంచి ఆ చింతచెట్టుదగ్గరకు వెళ్లడానికి ఎవరికీ దమ్ములులేకుండా పోయాయి.

పోలీసులు వచ్చారు. కేసు నమోదు చేసుకున్నారు. సర్పంచ్‌ని మరో నలుగురిని అరెస్టు చేశారు. వాళ్లందరూ బెయిల్ మీద

## హీరో

ఓ నటితో అన్నాడు విలేకరి.

"మీకు పుట్టిన అబ్బాయి అచ్చు సినీ హీరోలా వున్నాడండీ"

"ష్... నెమ్మదిగా మాట్లాడవయ్యా... అల్లుడుగారు వింటే అనుమానం పడతారు" అంది హీరోయిన్ తల్లి.

— కె.వి.మధుసూదనరావు (కాకినాడ)



విడుదలకూడా అయ్యారు.

బుచ్చమ్మ చచ్చిపోయింది.

మనుషులు మాత్రం ఎప్పటిలాగే చస్తున్నారు.

ఇప్పుడు ఆ ఊరువాళ్లకి బుచ్చమ్మ దయ్యమైంది!

"బుచ్చమ్మ దయ్యం అందరిమీద పగపట్టింది!!

అయితే అందరిండ్లలో శవాలు లేస్తున్నాయి. కాని సర్పంచ్ ఇంట్లో, అతని ముఖ్య అనుచరుల ఇళ్లల్లో కనీసం ఒక్క పురుగైనా శవం కావడంలేదు!!

సర్పంచ్ అంటే ముసలివాడు కాదు. అతనికి బొర్రమీసాలు లేవు. బక్కపల్చగా, మంచి వయసులో వున్న కుర్రవాడతను. కాని అతని మనసులో... ఆలోచనలో కుర్రతనం లేదు. రాక్షసత్వం వుంది.

నిజం చెప్పాలంటే అక్కడున్న మూడు కల్లు దుకాణాలు అతనివే!!

కొందరికి సర్పంచ్ నిజస్వరూపం తెలిసినా నిలదీసి అడిగే ఆత్మస్థైర్యం లేదు వాళ్లకి.

ఆ ఊరిలో మరో విశేషముంది.

నాగుపాములు విచ్చలవిడిగా తిరుగుతుంటాయ్. కాని అక్కడ పాములనుచూసి మనుషులు భయపడరు. మనుషులను చూసి పాములే భయపడి పారిపోతాయి.

అయినా ఆ నాగుపాముల పేరే ఆ ఊరికి పేరు పెట్టేశారు!!

అదిగో అలాంటి ఊర్లో పాములా మెలికలు తిరుగుతూ పాసింజర్ ట్రెయిన్ ప్లాట్‌ఫాంలోకొచ్చి ఆగింది.

ఆగింది ఆగినట్లే వుండిపోయింది.

అదే ట్రెయిన్లో వార్ధక్యపు అంచుల్లో వేలాడుతున్న ఒక అనామక వృద్ధుడు అసహనంగా కదిలాడు నీరసంగా.

వయసు వలువలిప్పి ఎప్పుడో జారిపోయిన యవ్వనం.. అందుకు ప్రతీకగా వెండిలా మెరుస్తున్న జుట్టు, బారెడు గడ్డం.

లేచి నిల్చోబోయాడతను. అశక్తుడయ్యాడు.

కొన్ని వేల రూపాయలతో ఇంటి గడప దాటి వచ్చాడు. అన్ని పుణ్యక్షేత్రాలు తిరిగాడు. ఎక్కడికెళ్ళినా, ఏ దేవుణ్ణి దర్శించినా అతనికి మనశ్శాంతి కలగడంలేదు.

జేబులో డబ్బు ఖాళీ అయిపోయింది. గమ్యంలేని ప్రయాణమతనిది! పతంగి పయనమతనిది!!

ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్‌కోసం పాసింజరుని ఆపేశారని ప్రయాణీకులు విసుక్కుంటున్నారు.

వృద్ధుడు ఆ మాటలు విన్నాడు.

సూర్యుడు అస్తమిస్తున్నాడు.

అతను ఒక నిర్ణయానికి వచ్చాడు.

లేచి నిల్చున్నాడు. తడబడుతున్న అడుగులతో కంపార్ట్‌మెంట్ మెట్లు దిగాడు. సిగ్నల్స్‌లాగే తీగలమీద కాళ్లేశాడు. ఉయ్యాలలా వూగి తుళ్లి పడిపోయాడు.

అతణ్ని ఎవ్వరూ పట్టించుకోలేదు.

లేచి రైలుపట్టాలు దాటాడు. కాళ్లకి చెప్పులు లేవు. చెప్పులు లేకుండా నడవడం ఈ మధ్యనే నేర్చుకున్నాడు. కాదు. అలవాటైపోయింది.

అతి కష్టంగా కంకరరాళ్లపైనుంచి...

రైల్వే కేబిన్ ప్రక్కనుంచి... ఊరివైపు నడిచాడు.

మూఢనమ్మకాలతో... వ్యసనాలకు బానిసైన మనుషులను చూసి ఆ ఊరు ఎప్పుడో ఉరేసుకుందని అతనికి తెలీదు.

అక్కడి మనుషులు నడుస్తున్న శవాలని అతనికి తెలీదు.

దాహం! దాహం!!

అతను సరిగ్గా ఊరి మొదట్లోని చింత చెట్టుకి రవ్వంత దూరంలో వున్న వేపచెట్టు దగ్గరకు వచ్చాడు.

దప్పిక, నడవలేని అశక్తి. శరీరంతోబాటు మనసుకూడా సహకరించడంలేదతనికి.

అక్కడే కూలబడిపోయాడు.

అప్పుడే ఖాళీ కల్లు సీసాలను పట్టుకెళ్తున్న కుర్రాడు చూశాడతడ్ని.

వృద్ధుడు కుర్రాడిని చూస్తూ "దాహం! దాహం!" అంటూ చేతిని అతి కష్టంగా తీసుకొచ్చాడు పెదవుల దగ్గరకు.

కుర్రాడికి జాలేసింది.

ఖాళీ సీసాలు పట్టుకుని ఊళ్ళోకి పరుగెత్తాడు. కల్లు దుకాణంలో సీసాలు పడేసి కల్లు ముంతని తీసుకున్నాడు. దాన్ని మంచిగా కడిగి సోడా, మంచినీళ్ళునింపుకుని వృద్ధుని దగ్గరకు వచ్చాడు.

అతను ఆబగా ముంతలోని నీళ్ళని త్రాగేశాడు. చల్లటి నీళ్ళు కడుపులోకి వెళ్ళగానే రవ్వంత సత్తువొచ్చింది.

కుర్రాడిని సైగతో దగ్గరకు పిలిచాడు.

వృద్ధుడు తన తలమీద చెయ్యేసి దీవిస్తుంటే "ఎవరుతాతా నువ్వు?" అడిగాడు కుర్రాడు.

అతని గతం చెంప ఛెళ్ళుమన్పించింది!!

"నేనొక అనామకుడ్ని. నీ పేరు?"

"నా పేరు వీరయ్య. కల్లుదుకాణంలో పన్చేస్తా... ఆకలేస్తుందా?"

చూపులతో ఔనన్నట్లు చూశాడు.

వీరయ్య రివ్వున లేచి పరుగెత్తాడు.

## పేక కరెన్సీ



కెనడాలోని ఫ్రెంచ్ కాలనీలలో కరెన్సీ నోట్లకు కరువొచ్చింది. ఫ్రెంచి కరెన్సీ వచ్చేటంతవరకూ జనం పేకముక్కలనే నోట్లుగా చలామణీ చేసుకున్నారు! పేకముక్కలపై వాటి విలువను వ్రాసి, ఫ్రెంచి గవర్నర్ సంతకం చేశాడు. కొన్ని నెలల తర్వాత కరెన్సీ నోట్లు వచ్చాయి. అయినప్పటికీ 70 సంవత్సరాలపాటు పేకముక్కల కరెన్సీ కూడా అమలులోనే వుంది.

— కొడిమెల

ప్రక్కనున్న పొలంలోకెళ్ళి ఎర్రెర్రటి టమాటా పళ్లని రెండు చేతులనిండా తెంపుకొచ్చాడు.

వీరయ్య ఒక్కొక్క టమాటా అతని నోటికి అందిస్తుంటే అతను ఆత్రంగా తినేశాడు.

''నీళ్లు...'' అన్నాడు మళ్లీ.

వీరయ్య ముంతని పట్టుకుని రైల్వేస్టేషన్ వైపు పరుగెత్తాడు. బోరింగ్ నీళ్లని ముంతనిండా పట్టుకొచ్చాడు.

నీళ్లు త్రాగాక వృద్ధునిలో మళ్లీ శక్తి పుట్టుకొస్తోంది. లేవబోయాడు. లేవలేకపోయాడు.

ఆప్యాయంగా వీరయ్య జుట్టులో చెయ్యేసి దీవించాడు. వెళ్లమని సైగచేశాడు.

వీరయ్య ముంత పట్టుకుని గెంతుకుంటూ పద్యాలు పాడుకుంటూ కల్లు దుకాణం వైపు వెళ్లిపోయాడు.

వీరయ్యకి చాలా సంతోషంగా వుంది. సాక్షాత్తు దేవుడే దిగివచ్చి దీవించినట్లుందతనికి.

''ఎవరో గొప్ప సాములోడే!'' అనుకున్నాడు.

యాధృచ్ఛికమో? అతని అదృష్టమో?? ఎవరో తప్పతాగి యాభై రూపాయలు పారేసుకున్నట్లున్నారు. ఆ నోటు వీరయ్య కంటపడింది.

ఎగిరి గంతేశాడు. సాములోరు దీవించినందుకే యాభైరూపాయలు దొరికాయని సంబరపడిపోయాడు.

ఆ సంతోషంలో కనిపించినవారందరికీ, ఇంటింటికీ వెళ్లి ''పెద్ద సాములోరొచ్చారు. దీవించారు. అందుకే పైసలు దొరికాయి'' అంటూ ఊరు ఊరంతా దండోరా వాయించేశాడు.

ఆ దండోరే ఒకరోజు ఆ వృద్ధుని ప్రాణాలు తీస్తాయని అమాయకుడైన వీరయ్య మనసుకి తట్టలేదు!

ఊరిలో కలకలం!

ఉత్సుకత!!

పొద్దున్న లేవగానే అందరూ స్వాములవారిని చూడ్డానికి బయల్దేరారు.

ఒకరు... ఇద్దరు... ముగ్గురు.

అలా... అలా ఒక్కరిద్దరితో మొదలై తండోపతండాలుగా మొదలయ్యారు.

బక్కపల్చగా... బంగారంలాంటి దేహచ్ఛాయ... వెండిలా మెరుస్తున్న కేశాలు... కళ్లల్లో అదోలాంటి మెరుపు.

ఆ కళ్ల మెరుపుని వాళ్లందరో మరోలా అర్థం చేసుకున్నారు.

అతని కాళ్లు మొక్కుతున్నారు. లెంపలు వేసుకుంటున్నారు.

వాళ్ల కష్టాలు తీర్చడానికి ... ఆ ఊరికి పట్టిన క్షుద్రశక్తుల్ని పార్రదోలడానికి వచ్చిన దేవదూతలా... క్షణంలో... అతను అందరి మనసులో నిలిచిపోయాడు.

కొందరు పరుగుపరుగున చాప తీసుకొచ్చారు.

కొందరు నాలుగైదు బొంగులు పట్టుకొచ్చారు.

ఇంకొందరు తడికెలు తీసుకొచ్చారు.

గంటలో అతని చుట్టూ చిన్న గుడిసె నిర్మించేశారు. చుట్టూర కంచె కట్టేశారు. అతన్ని చాపమీద పడుకోబెట్టారు.

అతనికి ఆశ్చర్యంగా వుంది.

క్రొత్తగా వుంది. వాళ్లంతా తనని ఉన్నఫళంగా దేవుడ్నిచేసి ఆరాధిస్తుంటే మౌనం వహించాడు.

తన ముందుకి వచ్చిన వాళ్లందరిని చెయ్యెత్తి దీవించాడు.

కొందరిని నీర్సంగా ఆప్యాయంగా స్పర్శించాడు.

ఆ వార్త సర్పంచ్‌కి తెలిసిపోయింది. ఆ వార్త రైల్వే సిబ్బందికి తెలిసిపోయింది. తద్వారా ప్రయాణికులందరికీ తెలిసిపోయింది.

కర్ణాకర్ణిగా ఆ వార్త ప్రక్క ఊర్లలోకి చేరిపోయింది.

అంతే. సర్పంచ్ రాజకీయ బుద్ధి చకచకా పన్చెయ్యడం మొదలుపెట్టింది. మెల్లగా రంగంలోకి దిగాడు.

"బాబా..." అంటూ అతనికాళ్లమీద పడ్డాడు.

మొసలి కన్నీరు కార్చాడు.

కుర్ర సర్పంచ్ వినయ విధేయతలకి బాబా పొంగిపోయాడు. దగ్గరకు పిలిచి మాట్లాడాలని ప్రయత్నించాడు. వీలుకాలేదు.


అందుక్కారణం అతని ఒంట్లో శక్తిలేదు

జనం మరో విధంగా అర్థం చేసుకుంది.

బాబా సర్పంచ్‌మీద దయతలిచాడు. అంటే ఆ ఊరికి శుభం జరగబోతోంది. అదే వాళ్లకి కావాల్సింది.

భక్తిపారవశ్యంతలో అందరూ ఏక కంఠంతో "ఆనంద్ బాబాకీ జై" అంటూ ఎలుగెత్తి జేజేలు పలికారు.

"బాబా మీకేం భయం లేదు. నేనున్నాను అన్నాడు సర్పంచ్. అతని మాటలు అతని సహచరులకి బాగా అర్థమైపోయింది!!!



సర్పంచ్ కనుసైగలతో పనులు చకచకా మొదలయ్యాయి.

పాలు తీసుకొచ్చారు.

పళ్లు తీసుకొచ్చారు.

అవి పుచ్చుకున్నాక బాబా శరీరంలో శక్తి ఆవహించింది.

మనిషి తెలివి చాలా గొప్పది.

మనుషులలో మనిషిని మహాత్మునిగా మలిచే ద్రష్టలున్నారు! స్రష్టలున్నారు!

బాబా విషయంలో అదే జరుగుతోంది!

ఆ ఊరి రైల్వే స్టేషన్లో కనీసం ఇరవై రూపాయల టిక్కెట్లు అమ్ముడుపోవు. ఇప్పుడు వేల రూపాయల టిక్కెట్లు అమ్ముడుపోతున్నాయ్ !

రైల్వే ఆమ్దానీ పెరిగింది.

నిర్మానుష్యంగా వుండే స్టేషన్‌లో భక్తులతో క్రిక్కిరిసిపోతోంది.

బోరింగ్ నీళ్లు కాలువలై ప్రవహిస్తోంది.

జనాలు స్నానాలు చేస్తున్నారు. బాబాని దర్శిస్తున్నారు.

అందరిలో ఏదో బాధ, భయం... కోరికలున్నాయి!

ఇప్పుడు బాబా కడుపు ఖాళీగా లేదు. మాట్లాడ్డం మొదలెట్టాడు.

దర్శకులను చూసి ఆశ్చర్యపోయాడు. జాలిపడ్డాడు.

ఈ ప్రపంచంలో తానొక్కడే బాధపడుతున్న జీవి అనుకున్నాడు. కానీ తన ముందు మోకరిల్లి చెంపలేసుకుంటున్న తనలాంటి అభాగ్యులెందరినో చూస్తున్నాడు.

అతని హృదయం కరవరపడిపోయింది.

మరోవైపు మనసుమీది గాయాలకు మృధుమధుర లేపనం— భక్తుల నీరాజనాలు!!!

అంత జనం వస్తారని సర్పంచ్ కలలో కూడా ఊహించుకోలేదు.

తన ఊరి పేరు రాష్ట్రంలో మారుమోగుతున్నందుకు మురిసిపోయాడు. అలాటి సదవకాశాన్ని గట్టిగా పట్టేసుకున్నాడు. తన మనుషులతో బాబా గురించి నలువైపులా ఇంకా వార్తలు చేర్పించాడు.

బాబా దీవెనలతో కోరికలు తీరుతున్నాయ్!

పిల్లలు లేనివాళ్లకి పిల్లలు పుడుతున్నారు!

నిరుద్యోగులకి ఉద్యోగాలు దొరుకుతున్నాయ్!

పరీక్షలలో ఉత్తీర్ణులు కాని వాళ్లు ఉత్తీర్ణులవుతున్నారు.

నయంకాని రోగాలు నయమవుతున్నాయ్ !

జ్యేష్ఠదేవి పారిపోయి లక్ష్మీదేవి కటాక్షం లభిస్తోంది!

ఇంకా... ఇలాంటివి ఎన్నో వార్తలు లేవదీశాడు సర్పంచ్.

జనం వెర్రెక్కిపోయారు!

జనం గొర్రెలమందలా అయిపోయారు!

సందడి ఎక్కువయింది. తొక్కిసలాట మొదలైంది.

సర్పంచ్ తన బుర్రకి ఇంకాస్త పదును పెట్టాడు.

దర్శకులు ఒక్కొక్కరే సందర్శించేలా

బొంగులు పాతి తాళ్లు కట్టేశారు. అతని అనుచరులు
(అతి త్వరలో బాబాని హత్యచేస్తారని అప్పటికీ ఎవ్వరూ ఊహించుకోవడంలేదు)

చుట్టుపక్కల అంగుళ్లు వెలిశాయి.

కొబ్బరికాయలు —

పూలూ, పండ్లూ, అగరొత్తుల దుకాణాలు వెలిశాయి.

ఇంకాస్త దూరంలో ఒక చిన్న శాఖాహార హోటల్ పెట్టేశారు.

అన్నీ వేగంగా అమ్ముడుపోతున్నాయ్ !!

సర్పంచ్ ఖజానా నిండుకుంటోంది!

కానీ మరో పాతిక రోజుల్లో అక్కడే బాబాని చంపుతారని బాబాకీ తెలీదు! ఆ ఊరివాళ్లకి తెలీదు!! చివరికి అందుక్కారకుడౌతున్న సర్పంచ్‌కి కూడా తెలీదు!

కనీసం బాబాకి ఆ అనుమానం రాలేదు.

అప్పుడు బాబా ఒక్కడే ఆలోచిస్తున్నాడు.

ఆశ్చర్యపోతున్నాడు.

చదువుకున్నవాళ్లు, చదువురానివాళ్లూ అందరూ ఒక్కటయ్యారు.

అందరూ ఏదో ఒక రకంగా బాధపడుతున్నవాళ్లే!!

అందరూ తనలాంటివాళ్లే!!

బాబా తనలో తానే నవ్వుకున్నాడు.

అతని నవ్వుచూసి జనం పొంగిపోయింది.

ఆ సంతోషంతో నృత్యం చేశారు. పాటలు పాడేరు.

బాబా వాళ్లని చేత్తో దీవిస్తున్నాడు. తన మెడలోని పూలహారాలను వాళ్లపైకి విసిరికొడుతున్నాడు.

కానీ అతని మనసు అక్కడలేదు. తన గురించే ఆలోచిస్తోందతని మనసు.

తను ఎక్కడివాడు? ఎక్కడికి వచ్చాడు?వ
?

నిజానికి తనకి బాబా అయ్యే అర్హత

## బిల్లు

హోటల్లో సుబ్బారావు ఆరిడ్లీ తిని మరో వాయిదా తెమ్మన్నాడు.

"ఇడ్లీ బాగుందా సార్" సర్వర్ అడిగాడు.

"చాలా బాగుంది... ఇడ్లీ వేయడం తెలుసా నీకు"

"తెలుసుసార్"

"నాకు నేర్పుతావా... నా దగ్గర బిల్లుకు డబ్బులు లేవు"

— కె.వి.మధుసూదనరావు (కాకినాడ)



వుందా? ఎంత వెర్రివాళ్లు వీళ్లంతా!? వయసులో వున్నప్పుడు తనేం చేశాడు?

అస్సలూ చేయని తప్పుడు పనులున్నాయా?

లేవు!!!

కల్లు తాగాడు. సారాయి తాగాడు. బ్రాందీ, విస్కీ, చివరికి గుడంబా — అన్నీ తాగాడు.

సిగరెట్లు రోజుకి లెక్కనే లేదు.

ఇంట్లో తింటానికి తిండిలేకపోయినా అవన్నీ తనకి కావాలి.

అర్థాంగి అడ్డుతగిలితే పక్కటెముకలు విరిగేలా రోకలితో కొట్టాడు. రాక్షసుడిలా ప్రవర్తించేవాడు.

"అమ్మని కొట్టొద్దు నాన్నా!" అంటూ అడ్డొచ్చిన పసికందుర్ని కాళ్లతో తన్నాడు. గొంతు పిసికాడు.

ఇంట్లోనేకాదు. ఆఫీసుకి తప్పతాగి వెళ్లేవాడు.

బెడ్‌కాఫీ దేవుడెరుగు తెల్లారక ముందే పాచి మొహంతో సారాయి కొట్లోకి దూరేవాడు. గంటగంటకి సారాయి కొట్లో దూరక పోతే అతని ప్రాణాలు గిలగిలలాడేవి.

సారాయి కొట్లో అప్పు!

కిరాణా షాపులో అప్పు!!

స్నేహితుల దగ్గర అప్పు!!

ఇవన్నీ ఒక ఎత్తు. తనలో రగిలే కామాగ్ని మరో ఎత్తు.

కనిపించిన ఆడమనిషిని ఆబగా చూసేవాడు.

మంచిదైతే చీదరించుకునేది. తిట్టేది.

అలాంటి బాపతైతే అందంగా ఆహ్వానించేది.

చీకట్లో... వెన్నెల్లో... పచ్చిక మైదానంలో... బండరాళ్ల మధ్యలో... విచ్చలవిడిగా కామకేళీలు సాగించాడు.

అలాంటి నికృష్టపు పని ఒంటరిగా చేస్తే లోకం దృష్టిలో పడినా ఇంట్లోవాళ్లకి తెలిసేదికాదు. తాగిన మైకంలో పదేళ్ల కొడుకుని వెంటపెట్టుకుని — వాడ్ని కాపలి కాయిస్తూ తన కోరికలు తీర్చుకునేవాడు.

అప్పుడు తన ఒక్కొక్క చర్య ఆ చిన్నారి మనసులో ఒక్కొక్క ముద్ర వేస్తుందని అతను గమనించలేదు.

చేసేవి తప్పుడు పనులు!

అవి చేసేక... ఇంటికొచ్చేక భార్యని అనుమానంతో బాధపెట్టేవాడు.

"ఎవడ్ని వుంచుకున్నావ్, చెప్పు... అంటూ గొడ్డుని బాదినట్లు బాదేవాడు.

రోడ్డుమీద ఇంటివైపు చూస్తూ వెళ్తున్న అనామకుడ్ని చూసి వాడితో సంబంధం లేనిదే వాడట్లా ఇంటివైపు చూడడని భార్యని మాటలతో చిత్రహింసలు పెట్టేవాడు.

కొడుకులిద్దరు చిన్నవాళ్లుగా వున్నప్పుడు ఏమో అనుకోవచ్చు. వాళ్లకి నూనూగు మీసాలొచ్చినా వాళ్లముందే అడ్డమైన ఆడవాళ్ల దగ్గరికెళ్లి అడ్డమైన రోగాలు అంటించుకున్నప్పుడు ఆ లేత మనసులలో అసహ్యం అంబరమంత నిండిపోతుందని తనెప్పుడూ గమనించలేదు.

"ఏమండీ! పిల్లలు పెద్దవాళ్లయిపోయారు. వాళ్ల స్నేహితులు మిమ్మల్ని చీకట్లో ఎవత్తో మాట్లాడుతుంటే చూశారట. వద్ద

ండి'' అని భార్య కాళ్లమీద పడేది.

''ఛుప్. నేను మగాడ్నే. నా ఇష్టం వచ్చిన వాళ్ల దగ్గరికి వెళ్తాను. ఇదిగో! నేనిట్లా చేస్తున్నానని నువ్వు గనుక ఇంకొకడ్ని వుంచు కున్నావంటే నిన్నూ — వాడ్నీ నరికి పారేస్తా. జాగ్రత్త.'' అనేవాడు.

ఆ మాటలు తన భార్య భరించేది. కాని చెట్టంత ఎదిగిన కొడుకులు భరించలేక పోయారు.

తండ్రికి ఎదురుతిరిగారు.

మైకంలో తూలుతూ ''నామీదే చెయ్యి చేసుకుంటావురా? నా తిండి తిని నన్నే కొడతార్రా. పొండిరా పొండి. నా ఇంట్లో ఒక్కటంటే ఒక్క క్షణం వుండొద్దు. కూలి పన్చేసి బ్రతికితే అప్పుడు తెలుస్తుంది మీ అందరికి.

ఆ రాత్రంతా వాళ్లని తిట్టేవాడు. అన్నం అంతా తీసుకెళ్లి పెరట్లో పారేసేవాడు.

మనిషి ఎంత చదువుకున్నా, ఎంత మంచి పదవిలో వున్నా అతని చేష్టలే అతనికి సంఘంలో ఒక స్థానం ఏర్పడుతుంది.

తనకి ఇంట్లో ప్రేమలేదు.

బయట స్నేహితులు కరువయ్యారు.

తనని అసహ్యించుకోనివాళ్లు లేరు.

తనని చూసి చీత్కారంగా ఉమ్మేస్తూ ఇంట్లోకి వెళ్లని గృహిణులు లేరు.

పెద్దకొడుకు ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు!

కోడలు అందగత్తె. బుద్ధిమంతురాలు.


తను కోడలి వయసున్న తప్పుడు అమ్మాయిలతో విచ్చలవిడిగా శృంగారకేళీ విలాసాలు చేశాడు.

కాని కోడలంటే కోడలే!

ఆమెవైపు కన్నెత్తికూడా చూడలేదు తను.

అయినప్పటికీ తన పెద్దకొడుకు తనని వున్నామనరకంనుంచి తప్పించే తన కొడుకు నరకంలో త్రోసినదానికంటే ఎక్కువ బాధ

## విజిటింగ్ కార్డు



అందంగా ముద్రించిన విజిటింగ్ కార్డులను అనేకం చూస్తూ వుంటాం. చాలా సంవత్సరాల క్రిందట రష్యాను పాలించిన అలగ్జాండర్ (జార్) విజిటింగ్ కార్డులుగా, నాణాలను ఇస్తూ వుండేవాడు. అతను బలవంతుడు. తన చేతి వ్రేళ్లతో ఆ నాణాలను ఒక చుట్టలా చుట్టి స్నేహితులకు, అభిమానులకు ఇచ్చేవాడు!

— కొడిమెల

...మైన మాటలనేశాడు!

వాడు అలా అంటాడని తనెప్పుడూ అనుకోలేదు.

"నాన్నా! నువ్వెలాంటివాడివో నాకు బాగా తెలుసు. కనీసం నీ కోడలివైపు ఆ దృష్టితో చూడకు. నీకు దణ్ణం పెడ్తాను. కాదంటావా? మేమే వెళ్లిపోతాము..."

ఆ మాటలు విన్నాక "ఇహ తనెందుకు బ్రతకాలి?" అనంత తనమీద తనకే రోత పుట్టింది.

"అమ్మా! నాన్న సంగతి నీకు తెలుసు. నాకు తెలుసు. లోకానికి తెలుసు. ఆవేశంతో తండ్రిని చంపిన పాపాత్ముడ్ని అవడంకంటే ఇంట్లోనుంచి వెళ్లపోవడమే మంచిది"

పెద్దకొడుకు తల్లితో చెబుతున్నాడు.

స్వయంకృతాపరాధం!!!

మనిషి ఒక్కసారి చెడ్డపేరు తెచ్చుకుంటే ఇహ అంతే అతనెంత మంచిగా ప్రవర్తించినా ఎవరు నమ్మరు.

కనీసం తన వయసు చూసైనా నమ్మరు.

"అదది 'కుక్కబుద్ధి' అన్నారు.

తన అలవాట్లు కుక్కతోకలాంటివన్నా

బయటివాళ్లేకాదు. ఇంట్లో తనవాళ్లు మాట అంటున్నారు. ఇహ తనాయుం ఉండడం సమంజసం కాదు. వెళ్లిపోవా ఎక్కడికైనా వెళ్లిపోవాలి. తన నిష్క్రమ ...నికి క్షేమదాయకం. పి.ఎఫ్. లోన్

...దేశంలోని అన్ని పుణ్యక్షే

...చేస్తున్న మనసారా

దణ్ణం పెట్టుకున్నా తన పెద్దకొడుకు మాటలు వినిపించాయి.

పూజలలో, వేద మంత్రాలలో, చివరికి గుడిగంటల సవ్వడిలో కొడుకు మాటలే చెవుల్లో గింగురుమన్నాయి.

చివరికి ఇదీ తన గమ్యం!

భక్తులారా జాగర్తగా వినండి. స్వాములవారు మరో మూడురోజులలో యోగనిద్రలో కెళ్లిపోతున్నారు. మళ్లీ ఎన్నేళ్లకి లేస్తారో చెప్పడంలేదు. కనుక భక్తులారా! మీరందరూ మంచిగా దర్శించుకోండి. ఆయన ఆలయంకోసం విరాళాలివ్వండి. ఇదే నా ప్రార్థన...." చేతులెత్తి —

సర్పంచ్ భక్తులముందు జోడించి చెబుతుంటే బాబాకి అర్థమైపోయింది.

బతుక్కీ చావుకి మధ్య వారధైన ఒకే ఒక్క క్షణంకోసం భయం!!

రాక్షస మనసులు కొన్ని నవ్వుకుంటున్నాయ్!

సర్పంచ్ స్వార్థం అర్థమైంది. తను తనని చంపబోతున్నాడు. తెలివిగా. తను చనిపోయాక తనకో ఆలయం నిర్మిస్తారు. భక్తులు వస్తుంటారు. అప్పుడు తన సమాధిని దర్శించుకుంటారు.

ఊరి ప్రాముఖ్యత పెరుగుతుంది. దుకాణాలు మరిన్ని తెరుస్తారు. రోడ్లు నిర్మిస్తారు. వ్యాపారం పెరుగుతుంది.

రైల్వే స్టేషన్‌లో ఒక్క పాసింజర్ ట్రయిన్ కేం ఖర్మ అప్పుడు అన్ని ఎక్స్‌ప్రెస్ ట్రయిన్లు ఆగిపోతాయి.

సర్పంచ్‌కి కావాల్సింది అదే!

అంటే — తన ఆయుష్షు కేవలం

మూడురోజులు మాత్రమే!

శిథిలావస్థలో వున్న అతని శరీరంలో చిరుకంపనలు! చిరుచెమట్లు!!

ఎలా చంపుతారు?

గొంతుపిసికా?

విషం త్రాగించా??

ప్రాణభయంతో అతను లేచి పారిపోవాలనుకున్నాడు. చేతకాలేదు.

సర్పంచ్ చాలా తెలివిగలవాడు. అప్పటికే మూ్రడోజులనుంచి తనని కేవలం నిమ్మకాయరసంతో బ్రతికిస్తున్నాడు.

అదేరాత్రి సర్పంచ్ అతని అనుచరులు హుండీ ఎత్తుకెళ్లిపోయారు.

సర్పంచ్ మరుసటిరోజు అందరి సమక్షంలో గుండెలు బాదుకుంటూ ఏడ్చాడు. పాపం పెరిగిందని వాపోయాడు.

ఆ పాపాత్ములని కాపాడమని తన కాళ్లమీద పడ్డాడు!

మనిషిలో కొలవలేనంత స్వార్థం!

ఎంత నటన!

అంతా కలికాలం! కల్తీకాలం!!

మూడోరోజు రాత్రి వచ్చేసింది.

"స్వాములవారు యోగనిద్రలోకి వెళ్తారు. ఎవ్వరూ చూడకూడదు... ఆ పొద్దున్నించే భక్తులు రాకుండా కట్టడి చేశాడు. పోలీసులను పెట్టించాడు.

పోలీసులను ఎలా మెప్పించాడో అది సర్పంచ్ ఒక్కడికే తెలుసు!


తన కళ్లముందే తన సమాధి కట్టేశారు.

ఆ తర్వాత తనని అందులో పడుకోబెట్టి పైన ఇటుకలు పేర్చి మూత పెట్టేస్తారు. అంతే.

"భగవాన్ నేనుచేసిన తప్పుడు పనులకి సరైన శిక్ష వేస్తున్నావయ్యా" అనుకున్నాడతను.

ఆ రాత్రి వచ్చేసింది! పున్నమిరాత్రి!!

చల్లనిగాలి శరీరాన్ని రహస్యంగా కోసేస్తో



ంది.

మాంచి పరువంలో వున్న ఒక యువతిని మరొక యువకుడ్ని నియమించాడు సర్పంచ్!!

ఏమాత్రం అశ్రద్ధగాని, పొరపాటు జరిగితే నరికిపారేస్తానని వాళ్లని బెదిరించాడు.

స్వాములవారు యోగనిద్రలోకెళ్తున్నారని తెలిసి వచ్చిన జనమంతా రైల్వేస్టేషన్లో విడిది వేశారు. కాలుతీసి కాలేసుకునేందుకు స్థలం లేదక్కడ.

ఒక్క పురుగు కూడా అక్కడికి రానివ్వకుండా గట్టి పకడ్బందీ చేసేశాడు సర్పంచ్.

అతను(బాబా) ఆ పడుచువాళ్లవైపే చూస్తున్నాడు.

"వీడ్ని ఎలా చంపుదాం?" అడుగుతోందామె.

"ష్. మాట్లాడకు చెబుతా. చెబుతా" అన్నాడతను.

జనసంచారం లేదు. అంతా నిశ్శబ్దం.

చల్లటి గాలి. ఒంటరితనం. అక్రమ సంబంధానికి అనువైన సమయం!!

పడుచువాళ్ల శరీరాలలో శృంగార భావాలు వెలరేగుతున్నాయ్.

యువకుడు ఆ పిల్ల దగ్గరకు వెళ్లాడు. గబుక్కున పాలిండ్లమీద చెయ్యేశాడు.

"వద్దు. ముసలోడు చూస్తున్నాడు"

"చూస్తే చూడనియ్యవే. భయమెందుకూ? వాడు మన చేతుల్లోనేగా చస్తున్నాడు"

యువకుడు ఆమె చీరని లాగేశాడు. చటుక్కున ఎత్తుకుని గుడిసె ముంగిట్లో పడుకోబెట్టాడు.

ఆమె అతడ్ని సున్నితంగా వారిస్తోంది.

అతను ఒళ్లంతా చక్కిలిగింతలు పెడుతుంటే కిలకిలా నవ్వుతోంది.

బాబా చూస్తున్నాడు.

అశ్లీల వ్యవహారం!!!

చేతులు —

కాదు.

నడుములు —

కానేకాదు.

మొత్తం ఒళ్లంతా... తమకంతో దగ్గరౌతున్నాయ్.

బాబా ముఖం తిప్పేసుకున్నాడు.

నేలమీద నక్కల కూతలు. నేలపైన ... ఆకాశంలో నక్షత్రాల కూరింతలు.

ఒకప్పుడు తమూ అలాగే చేశాడు.

అదీ తన కొడుకు ముందు!

ఇప్పుడు ఆ పడుచువాళ్ల వ్యవహారం చూస్తుంటే అసహ్యమేస్తోంది. అలాంటప్పుడు తన కొడుకెంత అసహ్యించుకున్నాడో!

అందుకే లోకం తనని చీదరించుకుంది.

అప్పుడు తను మనిషికి పశువుకి తేడా లేకుండా ప్రవర్తించాడు.

ఇప్పుడు ఒక మనిషై పశువుల్లా ప్రవర్తిస్తున్న పడుచువాళ్లని చూస్తున్నాడు.

యువకుడు యువతిమీద ఒరిగిపోయాడు.

వాళ్లిద్దరి శరీరాలు మైలపడ్డాయి!

యువకుని శరీరంలోని వేడి చల్లారింది.

అప్పుడు గుర్తుకొచ్చింది అతని కర్తవ్యం.

దిగంబరంగా బాబా దగ్గరకు వచ్చాడు. ఆ యువకుడే బుచ్చమ్మమీద అగ్గిపుల్ల వేశాడు! ఆమెకూడా వివస్త్రగానే అతని

దగ్గరికి వచ్చింది — వెనకాలే.

"నువ్వు రెండు కాళ్లు పట్టుకో" అన్నాడు యువకుడు.

ఆమె అట్లాగే చేసింది.

యువకుడు బాబా ముఖంమీద ఎర్రగుడ్డని కప్పేశాడు. అరచేత్తో ముక్కూ ముఖం మీద గట్టిగా నొక్కిపెట్టాడు.

బాబా గిలగిల తన్నుకున్నాడు! కాసేపట్లో కట్టెలా అయిపోయాడు!

వాళ్లిద్దరు తృప్తిగా లేచి నిల్చున్నారు.

కానీ వాళ్లిద్దరి వెనకాల మరో ఇద్దరు వచ్చారు.

ఒక్కొక్కడు ఒక్కొక్కరి గొంతు పట్టుకున్నాడు.

రెండు నిమిషాలు!!

కొన్ని క్షణాలముందు మన్మథసామ్రాజ్యమేలిన ఆ రెండు శరీరాలు శవాలుగా మారిపోయాయి.

అందులో వారిద్దరు బుచ్చమ్మ కేసులో ఇరుక్కున్నవాళ్లు!!

ఒక్క దెబ్బతో మూడు పిట్టలు!

వాళ్లిద్దరి నగ్నదేహాలను సమాధిలో ప్రక్కప్రక్కన పడుకోబెట్టారు. వాళ్లపైన ఇటుకలు పేర్చారు. చాలా పెద్ద సమాధే!!

స్వాములవారు యోగనిద్రలోకెళ్లిపోయారు. వార్త అందరికి చేరిపోయింది.

జనం పరుగెత్తారు. ఏడ్చారు.

తొక్కిసలాట! కోలాహలం!

ఆ మసక చీకట్లో బాబాని సమాధిలో పడుకోబెట్టారు. అతనిక్రింద రెండు పడుచు మృతదేహాలున్నాయని ఎవ్వరూ గుర్తించలేదు.

సర్పంచ్ తృప్తిగా నవ్వుకున్నాడు.

ఇప్పుడా ఊరుఊరంతా మారిపోయింది.

ఊరు ఉరేసుకుంది!

కాని, అదే ఊరు చిన్న పట్నంలా పుట్టుకొచ్చింది.

ఇప్పుడా ఊరిలో శవాలు లేవడంలేదు. ఎందుకంటే శుభ్రత పెరిగింది. నాగరికత పెరిగింది.

స్వాములవారు మళ్లీ లేస్తారని భక్తుల నమ్మకం.

నమ్మకం!!!

నమ్మకమే మనిషిని బ్రతికిస్తోంది. ఆ నమ్మకంతోనే మనిషి విజయం సాధిస్తున్నాడు.

నమ్మితే రాయిలోకూడా భగవత్‌సాక్షాత్కారం లభిస్తుంది.

భగవంతుడు సర్వాంతర్యామికదా!?

అనిత్యా శరీరాణి
విభవోన శాశ్వతః
నిత్యం సన్నిహితో మృత్యుః
కర్తవ్యో ధర్మసంగ్రహా — ఇది పచ్చినిజం.

కానీ అదే నమ్మకం చాటున స్వార్థం వుంటోంది. ఆ స్వార్థమే లేకుంటే మనిషి దేవుడైపోతాడు.

ఇహ సర్పంచ్ కాలసర్పంలా రాజ్యమేలుతున్నాడు.

బుచ్చమ్మని సజీవంగా దహనం చేసిన ముఖ్యుడు... ఆ యువకుడు... బాబా శవంకింద శవంలా సమాధిలో వున్నంతవరకు కేసు పెండింగ్‌లో పడిపోతోంది. అంతేకదా మరి...

●